# ఇది ఎన్నడు వీడని కౌగిలి

**చిత్రం: ప్రేమ జీవులు** (1971)

**పాడినవారు:** S P **బాలు**

**గీతరచయిత:** C **నారాయణ రెడ్డి**

**సంగీతం: విజయకృష్ణ మూర్తి**

---

**పల్లవి:**

ఇది ఎన్నడు వీడని కౌగిలి

మన ఎదలను కలిపిన రాతిరి

విరబూసెను నేడే అనురాగం

కరుణించెను తానే ఆ దైవం

ఇది ఎన్నడు వీడని కౌగిలి.. ఈ.. ఈ

**చరణం 1:**

కలువల మించిన నీ కనులు, చిలికెను నాలో వెన్నెలలు..

చిగురల మించిన నీ తనువు, చిందెను నాలో నవమధువు..

అందాలన్నీ నీవేలే.. అందాలన్నీ నీవేలే..

అనుభవమంతా నాదేలే!!

ఇది ఎన్నడు వీడని కౌగిలి
మన ఎదలను కలిపిన రాతిరి
విరబూసెను నేడే అనురాగం
కరుణించెను తానే ఆ దైవం

ఇది ఎన్నడు వీడని కౌగిలి.. ఈ.. ఈ

**చరణం 2:**

కోవెల గంటల నాదంలో.. జీవన గానం విందాము
ఆ ఆ .. ఆ ఆ.. ఆ ఆ.. ఆ ఆ..
తీరని వలపుల ఊయలలో.. తీయని కలలే కందాము..

ఒకరికి ఒకరు నీడగా.. ఒకరికి ఒకరు నీడగా..
ఉందాము దైవం తోడుగా!!

ఇది ఎన్నడు వీడని కౌగిలి
మన ఎదలను కలిపిన రాతిరి
విరబూసెను నేడే అనురాగం
కరుణించెను తానే ఆ దైవం

ఇది ఎన్నడు వీడని కౌగిలి.. ఈ.. ఈ